చెల్లెలి
పెళ్ళికోసం
పరాయివాళ్ళ
వాపును అతను
ఎందుకు కోరాడు?

శ్రీరంగం
కథ

# పాసింజర్లు

రెండు గదుల పోర్షను.

మూసి వున్న కిటికీ తలుపులు.

తలమీద దుప్పటి కప్పుకుని పడుకున్న శీను.

ఏడెనిమిది అయినట్లు అలారం మ్రోత.

తెలివివచ్చినా యింకా దుప్పటి తొలగించకుండా అలానే పడుకున్నాడు శీను. మెలుకువతో పాటు పరిసరాల కుళ్ళు కంపు తెలుస్తూంది.

ఈ వాతావరణం, అంటే తనకు అసహ్యం.

ఇంకొక్క నెల.

ఆ తర్వాత తన ఊరికి వెళ్ళిపోతాడు.

విశాలమయిన ఆరుబయళ్ళు.

స్వచ్ఛమయిన గాలి.

శుభ్రమయిన వీధులు.

అందులో ఆ మూల పల్లెలో నాలుగు గదుల ఇల్లు.

అదంటే తన ప్రాణం.

అక్కడే తన చిన్నతనం ఉంది.

తీపి గుర్తులున్నాయి. పల్లెని తల్లి పాడి వుంది.

గలగలపారే పిల్ల సెలయేళ్ళు వున్నాయి.

తన చిన్ననాటి స్నేహితులు వున్నారు.

తన సర్వస్వం గతం భవిష్యత్తు అక్కడే ఉన్నాయి.

అలాంటి స్థలాన్ని వదలాలని తనకు లేదు.

అయినా తప్పనిసరి అయింది.

ఈ సంఘంలోని పీక్కుతినే వ్యక్తులు తన్ను ఈ జీవితానికి తరిమేరు.

ఆలోచనలు మనస్సులో ముసురుకుంటు.





న్న కొద్దీ యింక ఉండలేకపోయేడు ప్రక్కమీద.

లేచి తలుపు తీసి బయటికి వచ్చేడు.

గుమ్మం ముందర పేవ్‌మెంట్ మీద గఫూర్ టాక్సీ కడుగుతున్నాడు.

“హారేయ్! తొందరగా కానీయ్!”

“ఏం గురూ! రాత్రి ఎవరిని ఎక్కించుకున్నావేంటి? టాక్సీ అంతా

ఒక టీ పోసిన!

సీను మాట్లాడలేదు.

దూరంలో ఉన్న టీ కొట్టువాడికి సైగచేసేడు.

టీ వచ్చింది. సిగరెట్ వెలిగించాడు.

ఈ క్రిక్కిరిసిన సందులు పరిగెత్తే జీవితం తనకు అసహ్యం.

ఇక్కడ డబ్బు ఉన్నా మనశ్శాంతి అనేదే ఉండదు. జీవితంలో తనకు ప్రియం అయినవి తన పల్లె, తన అమ్మ, తన చెల్లె

"నువ్వు ఇలా అడ్డమైన వారిని ఎక్కించుకుపోతే సీటు కవర్లు ఇంకో ఆరు నెలల్లో దెబ్బతింటాయ్" అనేవాడు గఫూర్.

"అడ్డమైనవాళ్ళా!" అన్న వాడిమాట సీనులో ఆలోచనలు రేకెత్తించింది.

తను ఎందుకు ఎక్కించుకుంటున్నాడు.

అతని మనసులో అందమైనముఖం మెదిలింది. తను అభిమానించే వ్యక్తి తనకు ప్రియమైన వ్యక్తి

ఆమె గురించే తను ఈ పాట్లు పడుతున్నాడు.

ఒక రోజు సాయంత్రం యింకా తనకు బాగా జ్ఞాపకం ఉంది.

"చేతులు పడిపోతున్నాయి గురూ టాక్సీలో ఈ కంపు భరించలేక. యిక కనీసం యిరవై అయిదు అయినా యివ్వాలి" గఫూర్ గొణుగుతున్నాడు.

"ఛ" ఏడి పనికంటే నసుగుడు ఎక్కువ చూస్తాంలే.

ఆరోజు...

తను ఇంటికి రాగానే ఆకలి హోరుమని విజృంభిస్తోంటే ఎప్పుడూ ఎదురొచ్చే అమ్మ కన్నీళ్ళతో ఎదురొచ్చింది.

"ఒరేయ్!" అంది కళ్ళనుంచి కన్నీళ్ళు అందిస్తూ.

అమ్మ కళ్ళలో ఏడుపు.

తన ఆకలి చల్లారిపోయింది.

"ఏంటి?" అన్నాడు భయంతో.

"నీ చెల్లెలురా, దాన్ని" అంటూ చెప్పింది.

అప్పుడు తల్లికి మాట ఇచ్చేడు. చెల్లెలి జీవితాన్ని ఒక కొలిక్కి తెస్తానని.

"గురూ!" అంటూ పిలిచేడు గఫూర్.

"చెప్పు!" అన్నాడు వాడి వైపు చూస్తూ.

గఫూర్ కి పన్నెండేళ్ళుంటాయి. వాడి తర్వాత ఆరుగురు ఉన్నారు. వాళ్ళ నాన్న తాగి తాగి చచ్చిపోయేడు. కుటుంబ భారం అంతా వాడి మీద పడింది. ఏడు టాక్సీలు కడిగి డబ్బుతెస్తాడు. వాడికి తెలుసు. అందరి టాక్సీలు కడగటం ఒక ఎత్తు, సీను టాక్సీ కడగటం ఒక ఎత్తు. బయట పది టాక్సీలు కడిగితే ఎంత డబ్బు వస్తుందో సీను టాక్సీ కడిగితే అంత డబ్బు వస్తుంది.

రోజూ యింటిలోంచి బయలుదేరుతూ "ఇవాళ సీను టాక్సీ నిండాలంగా పండేట్టు చెయ్!" అంటూ కోరుకుంటూ బయలుదేరుతాడు.

రోజులాగే ఆరోజూ టాక్సీ తలుపులు తెరిచేటప్పటికి తోసేసేంత కంపు లోపలినుంచి బయటికి వచ్చింది.

ఆ కంపు భరించటం కష్టం అయినా

వాడి గుండె ఆనందంతో నిండిపోయింది.

"ఇవాళ యిరవై అయిదు రూపాయల పండుగ!" అన్న ఆనందంతో పని మొదలు పెట్టేడు.

"ఏంరా ఆ పని చేయకుండా కలలు గంటూ అలా వుండిపోయేవ్." సేటుకి గఫూర్‌ని చూస్తే ఎంతో ఇష్టం. పన్నెండేళ్ళవాడు కుటుంబాన్ని లాగేంత డబ్బు సంపాయిస్తూ కూడా ఒక్కరోజు తన గురించి వాడుకోలేడు ఆ డబ్బు. దొరికినదంతా తీసికెళ్ళి ఆ తల్లి చేతిలో పోస్తాడు.

వాడు చింకి లాగూ, చింకి చొక్కాలో ఉంటాడు.

ఎంత ఆకలి వున్నా జేబులోంచి డబ్బుతీసి ఒక బిస్కెట్ కొనుక్కోడు.

ఎందుకురా మాడతావ్ అంటే యింటికి డబ్బులు అయిపోతాయి అంటాడు.

కష్టం వాడిదీ అయినా అది యింకొకరిదిలా ఒక్క పైసా ముట్టుకోడు.

తనకీ వాడికీ పరిచయం అయి సరిగ్గా పదకొండు నెలలు అయింది.

వాడే తనకీ గది చూపించేడు.

"గురూ!" "గురూ" అంటూ ఖాళీగా ఉన్నప్పుడల్లా తిరుగుతాడు.


రాగానే చేతిలో అన్ని డబ్బులు చూసేటప్పటికి మనస్సు పరిపరివిధాల పోయింది.

కొంచెం జీవితాన్ని చవిచూద్దాం అనుకున్నాడు.

కాని అప్పుడు చిః గఫూర్ తనకు తనదికాని డబ్బును ఎలా చూసుకోవాలో నేర్పించాడు. తను పేరు గురూ అన్నా, అసలు వీడే తన గురువు అయేడు.

అందుకే వీడు అంటే తనకు యిష్టం.

కొత్త ఊరిలో, కొత్త పరిచయాలతో ఎలా అని భయపడిన తనకు వీడు ఎంతో ఆసరాగా నిలబడ్డాడు.



ఒకరోజు కాకపోయినా ఒక రోజు సీను...

"గురూ!" గఫూర్ పిలుపు.

"ఏంటిరా?" అన్నాడు.

"ఎప్పుడూ అలా పరధ్యానంగా ఉంటావేంటి? ఎవర్ని గురించి ఆలోచిస్తుంటావు".

"తను ఏమని చెప్పడం. వీడికి ఏం అర్థమవుతుంది. వాడికి అర్థం అయిందల్లా అమ్మ."

అందుకే అమ్మ అన్నాడు.

"నువ్వు అమ్మని చూసి ఎన్నాళ్ళు అయింది గురూ."

"పదకొండు నెలలు."

"ఎప్పుడు వెళ్తావ్ ఊరికి"

"యింకో నెల్లో."

"నువ్వు వెళ్ళే బదులు అమ్మనే రమ్మనవచ్చుగా."

వీడికి ఎలా చెబుతాడు ఆమె ఆ గడపదాటలదని. అదీ ఆమె కాశీ, ప్రయాగ అని.

"వీలు పడదులే" అన్నాడు మామూలుగా.

"నువ్వు వెళితే తొందరగా రావాలి గురూ. నీ టాక్సీ వచ్చిం తర్వాతే మేము యింత రెండుపూటలా తినగలుగుతున్నాం."

ఆ సంగతి తనకు తెలుసు. తన టాక్సీగాని లేకపోతే మాడిపోయేవారే.

మాడిపోవడం అంటే గుర్తుకువచ్చింది.

అక్కడ పరిస్థితి ఎలా వుందో?

సంవత్సరం ఆగుతా అన్నారు.

మాట నిలబెట్టుకుంటారో లేదో.

అప్పుడే ఆటో దిగిన ఫకీర్ సీనుని "గురూ ఒక్క ఏడు రూపాయలు యివ్వు" అన్నాడు.

జేబులోంచి డబ్బులు లెక్కబెట్టి ఆటోకి ఇచ్చి "చెప్పు" అన్నాడు.

"నువ్వు తొందరగా డ్రస్ చేసుకో. లాంగ్ జర్నీ పాసింజర్ని ఒకర్ని పట్టుకువచ్చేను. తొందరగా తెమలాలి" అని సీనుతో అని గఫూర్‌తో "వారేయ్! యింకొక్క అయిదు నిముషాలలో టాక్సీ రెడీ కావాలి. యింతలో నేను ఒకటి కొట్టి వస్తాను" అంటూ బయలుదేరేడు.

సరిగ్గా అయిదు నిముషాలలో టాక్సీ రెడీఅయింది.

సీను డ్రయివర్ సీట్లో కూర్చున్నాడు. అతని ప్రక్కన ఫకీర్ కూర్చుని బీడీ వెలిగించేడు.

సీను టాక్సీ స్టార్ట్ చేసేడు.

"గురూ! నా డబ్బులు" అన్నాడు గఫూర్.

జేబులోంచి ఇరవై తీసి ఇచ్చేడు సీను.

"నేను కూడా వస్తాను గురూ" అన్నాడు గఫూర్.

"టాక్సీ అంతా మనమే కూర్చుంటే పాసింజర్లు ఎక్కడ కూర్చుంటారురా" అన్నాడు సీను.

"పాసింజర్లు ఎక్కగానే నేను దిగిపోతాను."

"ఏం అంటావ్?" అన్నట్టు చూసేడు ఫకీర్ వైపు.

"ఎక్కనియ్! అక్కడ దిగిపోతాడులే.

ఇప్పటి దాకా చేతికింద పనులు చేసేందుకు ఉపయోగపడ్తాడు."

ఫకీర్ ఆ మాటలు అనడం, గఫూర్ టాక్సీ ఎక్కడం, సీను ముందుకు ఉరికించడం ఒక్కసారే జరిగింది.

టాక్సీ తారు రోడ్డు మీద వెళుతూంది. టాక్సీ లోంచి ఎన్నో శబ్దాలు. మొదటిసారి నడుస్తూన్న సీను టాక్సీలో కూర్చున్నాడు గఫూర్.

"ఏంటి గురూ! టాక్సీ ఇలా పెట్టుకున్నావ్?" అన్నాడు గఫూర్.

"ఏం అయింది" అన్నాడు ఫకీర్.

"ఈ శబ్దాలు ఏమిటి? ఈ కుదుపులు ఏమిటి?" అన్నాడు గఫూర్.

సీను నవ్వుతూ "ఇప్పటివరకూ నా టాక్సీ ఎక్కిన పాసింజర్లు ఎవ్వరూ అనలేదురా. ఎవరైనా అంటే తప్పకుండా రిపేర్ చేయిస్తానులే" అంటూ గట్టిగా నవ్వేడు సీను.

దాని అర్థం ముగ్గురకూ తెలుసు. సీనుతో మిగతా ఇద్దరూ నవ్వులో శృతి కలిపేరు.

పాసింజర్లు ఎప్పుడూ అనరు. అలాంటి పాసింజర్లే సీనుకి దొరుకుతారు. వాళ్ళను కుదేసినా, ఎత్తేసినా నోరెత్తరు. గమ్యానికి చేరుస్తే చాలు అనుకుంటారు వాళ్ళు.

సీను గఫూర్‌తో "చెప్పు ఎవరు ఈ రోజు మన టాక్సీ ఎక్కేది?" అన్నాడు.

"ఇద్దరు ఉన్నారు గురూ. ఒకళ్లు నూరుమైళ్ళు వెళ్లాలి. యింకొకరు రెండు వందల మైళ్లు."

"అయితే రెండు వందల మైళ్ల వాళ్లనే ఎక్కిద్దాం"

"కాని వాళ్లు ఎక్కాలిగా."

సీను నవ్వేడు. అతని జీవితం స్థిరత్వం లేనిది. తను ఆత్రంగా ఎక్కాలని ఎదురుచూస్తాడు. వాళ్ళు ఎంతకూ ఎక్కరు.

ఎవరు అయితే అనుకోరో వాళ్ళో ఎక్కుతారు.

ఎన్నాళ్ళో తను స్టాండులో ఎదురుచూసేడు. తపస్సు చేసేడు. తొందరగా ఆ ఘడియరానీ అంటూ.

రోజూ ప్రొద్దున్న లేస్తే దేవుడికి కొబ్బరికాయ కొడ్తాడు.

అగరొత్తులు వెలిగిస్తాడు. కర్పూరం అంటిస్తాడు. ఈ రోజు చాలా దూరం



## వస్తువు

"ఏమయ్యా ఆనందం. ఇప్పటికి ఏడ్నెల్లు ఇదిగో... అదిగో అని అద్దె వాయిదా వేస్తున్నావ్. ఇక నేనూరుకోను. బాకీకింద ఏదో ఒక వస్తువు ఇవ్వు నాకు" కోపంగా అరిచాడు ఇంటి యజమాని.

"ఇన్ని నెలలు ఓపిక పట్టారు. మరో రెండు నెలలు ఓపిక పట్టండి" చెప్పాడు ఆనందం.

"అప్పుడయినా ఏమిస్తావ్"

"మీకో మనవడ్ని" చెప్పాడు ఆనందం.

వి.వసంతపద్మనాభరావు (హైదరాబాద్)

పాసింజరుని ఇవ్వు అంటూ.

ఒక్కోసారి తన కోరిక నెరవేరుతుంది. ఒక్కోసారి నెరవేరదు.

అసలు తనకు ఈ వృత్తి అంటేనే ఇష్టం లేదు. కాని చెయ్యకతప్పదు. యిదంతా తొందరగా డబ్బు చేసుకుందుకే.

సంవత్సరంలో పదిహేను వేలు చేయాలి. ఏ వృత్తి అంత డబ్బు యిస్తుంది.

తనకుండే చిన్న మెట్రిక్యులేషన్‌తో అంత డబ్బు సంపాదించలేడు.

కాని సంపాదించాలి.

అప్పుడు కనబడింది టాక్సీ.

అందులో లాంగ్ డిస్టెన్స్ పాసింజర్లు టాక్సీ.

అయిదు వేలు అప్పుచేసి కొన్నాడు ఒక బండిని. దానిమీద ఖర్చుపెడుతూ సంపాయిస్తూనే ఉన్నాడు.

తను ఎన్నుకున్న వృత్తి ఒక బంగారు గని. యిందులో తరగని డబ్బు ఉంది. కాని తనకు కావాలి పదిహేను వేలు.

అంతే.

ఆ తర్వాత తను దీన్ని అమ్మేస్తాడు. ఎక్కడో చిన్న ఉద్యోగం చేసుకుంటూ జీవితాన్ని కులాసాగా గడిపేస్తాడు.

ఈ డబ్బు కూడా తన గురించి కాదు. తన చెల్లెలు గురించి. ఆమె పడుతూన్న హింస గురించి.

సరిగ్గా పదకొండు నెలల క్రిందట తన చెల్లెలి అత్తవారు ఇంటికి తోలేస్తాం అన్నారు.

తను బతిమాలేడు.

అయితే యిస్తానన్న కట్నం. లాంఛనాలు ఇమ్మన్నారు. ఒక్క సంవత్సరం గడువు ఇమ్మన్నాడు.

వచ్చేవెలతో తీరిపోతుంది.

ఆ డబ్బు గురించి ఆమెని హింసించేరు. దండించేరు. తను ఆ బాధ చూడలేకపోయేడు.

ఒక్క సంవత్సరం నా చెల్లిని ఏమీ చేయొద్దు అన్నాడు.

"సరే" అన్నారు వాళ్ళు.

అందుకే ఆమె జీవితానికే తాను ఈ పని చేస్తున్నాడు.

ఒక్కోసారి "వద్దు" మానేయ్. అని అంతరాత్మ హెచ్చరిస్తూంటుంది. కాని తన చెల్లెల్ని మనసులోకి తెచ్చుకుంటాడు. గుండెకు ధైర్యం వస్తుంది. పట్టుదల తిరిగి గట్టి అవుతుంది.

"ఏం గురూ! ఏదో ఆలోచిస్తూ మెల్లగా వెళుతున్నావ్ తొందరగా పోని, లేకపోతే పాసింజరు ఇంకో టాక్సీ చూసుకోవలసి వస్తుందేమో"

"ఏంటి అంత అర్జెంటా."

"అలాగే అనిపించింది."

సీను ఆక్సిలేటర్ బలవంతంగా అదిమేడు. టాక్సీ రోడవేస్తూ ఆఘమేఘాల మీద ప్రయాణం చేస్తోంది.

సరిగ్గా అయిదు నిమిషాల్లో స్టాండులో ఆగింది.

అందులోంచి ఆత్రంగా దిగేడు గఫూర్, సీనూ.

టాక్సీని చూస్తూనే పరిగెత్తుకుంటూ వచ్చేడు అప్పటిదాకా ఎదురుతెన్నులు చూస్తున్న షా.

"ఏంటి గురూ. లేటో మీద వెళ్లి

తొందరగా తీసుకురా అంటే యింత మెల్లిగా వచ్చేవు" అన్నాడు అతను.

"ఏం అయింది" ఆత్రంగా అడిగేడు సీను.

"ఏంటో గురూ! ఈ డాక్టర్లు చంపేస్తున్నారు. వచ్చిపోయేదాన్ని తొందరగా పోనీయకూడదూ. దానికి గ్లూకోస్, ఆక్సిజన్ అంటూ ప్రాణం పోనీయకుండా చూస్తున్నారు."

"హొరేస్ షా నువ్వెళ్ళి పాసింజర్ దగ్గరే నిలబడు. నేను ఇక్కడ నుంచి మంత్రాలు చదువుతాను" అని ఆ చీకటిలో నిలబడి కళ్ళు మూసుకుని మంత్రాలు చదువుతూన్నట్టు పెదాలు కదిలిస్తున్నాడు.

సీను "పాసింజర్ ఎంత దూరం వెళ్ళాలిరా" అన్నాడు.

"రెండు వందల మైళ్ళు గురూ. కనీసం వెయ్యి రూపాయిలు అయినా గిట్టుబాటు అవుతుంది."

"అయితే నేనుకూడా దేవుణ్ని ధ్యానం చేస్తూంటాను. నువ్వు వెళ్లి పక్కనే నిలబడు. అయిపోగానే బేరం పదిహేను వందల నుంచి మొదలెట్టు. వెయ్యి కంటే తక్కువ దిగలేం" అని సీను కళ్ళు మూసుకుని దేవుణ్ణి ధ్యానం చేస్తున్నాడు.

అది ఆసుపత్రిలో టాక్సీ స్టాండ్.

సమయం రాత్రి తొమ్మిది గంటలు.

ఆసుపత్రి ఆటోలతోనూ, రిక్షాలతోనూ, కార్లతోనూ రొదగా వుంది.

కాని వీటికి ఏమీ సంబంధం లేకుండా ఇద్దరు మాత్రం తమ తమ ఇష్టదైవాన్ని ధ్యానం చేస్తూ కూర్చున్నారు.

సరిగ్గా పదిహేను నిముషాల తర్వాత 'గురూ" అన్న షా మాటలతో ఇద్దరూ కళ్లు తెరిచారు.

"అయిపోయింది గురూ" అన్నాడు షా.

"మరి బేరం ఎంతకు సెటిల్ చేసేవు" అన్నాడు సీను.

"ఏం బేరం గురూ దరిద్రగొట్టు బేరం. ఆ ముసలిదాని దగ్గర యాభైరూపాయలు

## ఫోన్‌లో పద్యాలు



మీకు పసందైన పద్యాలు వినాలని వుందా? కమ్మని కవిత్వాన్ని వీనుల విందుగా 'ఎంజాయ్' చెయ్యాలని ఉందా? అయితే వెంటనే లండన్ వెళ్లిపోండి! అక్కడ టెలిఫోన్ డిపార్ట్‌మెంట్ ఈ మధ్యనే 'డయల్ ఎ పోయెమ్' అనే ఓ సరికొత్త సర్వీసను ప్రారంభించిందట! అయిదు నిమిషాలు మీకిష్టమైన ప్రముఖ రచయితల పద్యాలు వినాలని వుంటే లండన్ టెలిఫోన్ కమిటీకి మనకరెన్సీలో చెప్పాలంటే షుమారు ఎనిమిది రూపాయలు చెల్లిస్తే చాలు! టెలిఫోన్ ఎక్స్చేంజిలో ప్రముఖ రచయిత(త్రు)ల పద్యాల్ని రికార్డు చేసి ఉంచుతారన్నమాట! బాగుందికదూ ఈ సరికొత్త పద్యాల ఫోన్‌విందు!

జూపిటర్

కూడా లేవు."

"మరి యింకో పాసింజరు మాటేంటి?"

"అది లాభం లేదు గురూ."

అయితే ఇంకెవరూ లేరా.

"లేదు గురూ. ఈ రోజు అసలు సీరియస్ కేసులు ఏమీ లేవు. అందరూ బాగానే ఉన్నారు."

సీను తల పట్టుకున్నాడు.

"భగవాన్ అడిగితే ఇవాళ దరిద్ర గొట్టు బేరం ఇచ్చేవేంటి" అంటూ వాపోయేడు.

"ఫకీర్ ఈ ఎదవ బేరం గురించి ఆటోకి ఏడు రూపాయలు పోసేను గురూ" అంటూ నుదురు కొట్టుకున్నాడు.

అయితే ఇంకేం బేరాలు దొరకవు అంటావా.,

లేదు గురూ.

పోనీ ఈ ముసలిదాని దగ్గర ఎంత వీలయితే అంత లాగుదాం.

అలా మాట్లాడేందుకు నువ్వే గురువ్వి.

"పద" అంటూ సీను కదిలేడు.

ఎమ్మ్యాల్ మెడికల్ కేర్ చావులు లేక వెలవెలబోతూంది. అన్ని మంచాలు ఖాళీ.

ఒక్క మంచం దగ్గర మాత్రం ఒక ముదుసలి రోదిస్తూంది.

"ఛీ.. ఛీ.. చావులే కరువు అయిపోతున్నాయి రోజురోజుకీ" అని మనస్సులో అనుకుంటూ సీను వార్డులో ప్రవేశించేడు. దూరంలో మంచం కనబడుతూంది.

దాని మీద తెల్లబట్ట కప్పబడ్డ శవం.

ఆ శవం పక్కన ఒక ముసల్ది తలవొంచుకుని రోదిస్తూంది.

దగ్గరవుతున్న సీనుకి ముగ్గులాంటి తల్లే. కనిపిస్తోంది.

సీను దగ్గరకు వచ్చేడు.

ఆమె ప్రక్కనే నిలబడి దగ్గేడు.

"తన దగ్గరగా ఒకరు" అన్న భావన ఆమెకు వొచ్చినట్టుందేమో తల ఎత్తింది ఆమె.

ఆ ముఖం...

ఆ ముఖం...

అలానే స్థాణువులా వుండిపోయేడు సీను.

ఆమెకూడా అతన్నే చూస్తూ... ఉద్విగ్నంతో కదలిక లేకుండా ఉండిపోయింది.

చివరికి పెదవి మెదిపి "అమ్మా" అన్నాడు.

అప్పటివరకూ గట్టిగా పట్టుకున్న శోకం భగ్గుమంది.

"సీనూ" అంటూ లేచి వచ్చి అతన్ని కౌగలించుకుని అతని బాహువుల్లో వాలిపోయింది.

సీనుకి అర్థం చేసుకునేందుకు భయంగా వుంది.

"కాదు" కాదు. ఆమె కాకూడదు అంటూ దేవుణ్ణి ప్రార్థించేడు.

కాని పదకొండు నెలలనుంచి అలవాటు అయిపోయింది. తప్పకుండా చావాలి' అన్న భావన.

కాని తన మాట తప్పదు అన్న నమ్మకం.

"అమ్మా! ఎవరు" అని అడగబోతూ నోటు రాక తల్లిని ఒకచేత్తో పట్టుకుని శవం

...రం మీద నిద్రని లాగించేసు.

ఎవరిగురించి తను ఏడ్పులు కోసుకున్నాడో, ప్రొద్దున్నుంచి రాత్రి వరకూ ఎవరి గురించి ఆ: ఫ్లత్తని పేపట్టేడో ం పెళ్లయ.

లారిలో ముఖం పెట్టుయ తెగిరేసు.

సెంటెంలోనే ఉడికిపోయింది.

రెండు చేతులతో పెట్టెల్ని ఎత్తుకుని 'పద' అన్నాడు తల్లితో.

మూలం నుంచి చూస్తున్న గఫూర్, షే... సంచెలు ఆనందంతో నిండిపోయేయి నేను పాసెంజర్ని సాధించేసను.

*

